క్లుప్తంగా

వక్ఫ్ బోర్డు జిల్లా కార్యదర్శికి సత్కారం



మోదీన్‌బాషాను సన్మానిస్తున్న మైనారిటీ నేతలు

పలమనేరు : వక్ఫ్ బోర్డు జిల్లా కార్యదర్శిగా నియమితుడైన మోదీన్‌బాషాను స్థానిక మైనారిటీ నేతలు సోమవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చాంద్‌బాషా, వెంకటరమణ, కుమార్ పాల్గొన్నారు.

పకడ్బందీగా సమ్మేటివ్ పరీక్షలు



ప్రశ్న పత్రాలను అందిస్తున్న ఎంఈఓ లీలారాణి

పలమనేరు : మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో ఈనెల 4వ తేదీ నుంచి సమ్మేటివ్-1 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈఓ లీలారాణి ఆదేశించారు. సోమవారం ఈ మేరకు పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రశ్న పత్రాలు అందజేశారు.

ఆన్‌లైన్‌లో లైఫ్ సర్టిఫికెట్ నమోదు



ఎస్టీఓను సత్కరిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

పలమనేరు : పట్టణంలోని సబ్‌ట్రెజరీ కార్యాలయంలో జీవన్ ప్రమాణ్ ద్వారా పెన్షనర్లకు ఆన్‌లైన్‌లో లైఫ్ సర్టిఫికెట్ నమోదును సోమవారం ప్రారంభించారు. తొలిరోజు 50 మందికి లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేసినట్లు ఎస్టీఓ మునికృష్ణ తెలిపారు. పెన్షనర్లకు ఇబ్బందిలేకుండా ఆన్‌లైన్ సేవలను ప్రారంభించడంపై విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గురురాజారావు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎస్టీఓను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కృష్ణమూర్తి, గౌస్, గురుస్వామి నాయుడు, సాంబయ్య పాల్గొన్నారు.

వెండి కిరీటాల వితరణ



వెండికిరీటాలు అందిస్తున్న దాత సరస్వతి

పుంగనూరు : పట్టణంలోని శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయానికి విశ్రాంత ఎంఈఓ సరస్వతి తన భర్త రెడ్డెప్ప జ్ఞాపకార్థం రూ.2లక్షల విలువైన మూడు వెండి కిరీటాలను వితరణగా సోమవారం అందజేశారు. ఈఓ శ్రీనివాసరావు దాతకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు యశ్వంత్



యశ్వంత్‌తో ఉపాధ్యాయులు

చౌడేపల్లె : మండలంలోని చిట్రెడ్డిపల్లెకు చెందిన వి.యశ్వంత్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు విజయవాణి పాఠశాల కరస్పాండెంట్ చంద్రశేఖరమూర్తి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన అండర్-17 క్రీడా పోటీల్లో యశ్వంత్ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు వెల్లడించారు. విద్యార్థిని ప్రధానోపాధ్యాయని కరుణ, పీఈటీ బసవరాజు, కుమార్ అభినందించారు.

త్రోబాల్ పోటీలకు ముగ్గురు విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులు

సదుం: మండలంలోని చెరుకువారిపల్లె ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు సందీప్‌రెడ్డి సోమవారం తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, పీఈటీ చిన్నప్ప అభినందించారు.

రైలు స్టాపింగ్‌కు వినతి

కుప్పంరూరల్ : షిరిడీ ఎక్స్‌ప్రెస్ రైలును కుప్పంలో నిలపాలని సోమవారం సౌత్ వెస్టర్న్ రైల్వే డీఆర్ఎం శ్యామ్‌సింగ్‌కు పట్టణ వాసులు విన్నవించారు. సోమవారం బెంగళూరులోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. డీఆర్ఎం సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సురేష్, బాలాజీ, ఉదయ్‌కుమార్ ఉన్నారు.

పింఛన్.. పండుగ తెచ్చెన్!

- రాష్ట్రంలో సంక్షేమ పాలన
- పేదల అభ్యున్నతే లక్ష్యం
- ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం
- పెన్షన్ల పంపిణీలో మంత్రి పెద్దిరెడ్డి



చౌడేపల్లె : నూనెముద్దనపల్లెలో పెన్షన్లు పంపిణీ చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



వి.కోట : లబ్ధిదారులకు మెగా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

చౌడేపల్లె : పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కొనియాడారు. సోమవారం మండలంలోని ఆమినిగుంట, పరికిదొన, గడ్డంవారిపల్లె, పెద్దకొండామర్రి, చౌడేపల్లె పంచాయతీల్లో పల్లెబాట నిర్వహించారు. అనంతరం మండలంలో నూతనంగా పింఛన్లు మంజూరైన 215 మందికి నగదు పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ సొమ్మును ఏటా పెంచుతున్నామన్నారు. అందులో భాగంగానే ఈ నెల నుంచి రూ.2,750 అందిస్తున్నట్లు వెల్లడించారు. అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మల సంతోషం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో నూతనంగా వివాహం చేసుకున్న వెంకటరమణారెడ్డి, వసంతకుమారి దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు జింకా వెంకటచలపతి, జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, ఎంపీపీ రామమూర్తి, మాజీ ఎంపీపీ వెంకటరెడ్డి, నేతలు డి.శ్రీనివాసులరెడ్డి, కృష్టారెడ్డి, మిద్దింటి కిషోర్ బాబు, సర్పంచ్‌లు లక్ష్మీదేవమ్మ, భాగ్యవతి, సావిత్రమ్మ, జయసుధమ్మ, వరుణ్‌భరత్, ఎంపీటీసీ సభ్యులు షాహీనా, రూపారేఖ పాల్గొన్నారు.

హామీలన్నీ అమలు

వి.కోట: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని స్త్రీశక్తి భవనంలో నూతనంగా పింఛన్ మంజూరైన 222 మందికి నగదు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ పెన్షన్లు తొలగిస్తున్నట్లు ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. పాతవి తొలగించకుండానే కొత్తవి మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.

కన్వీనర్లు, వలంటీర్లతో సమావేశం

ఎంపీడీఓ కార్యాలయంలో కొత్తగా ఎంపికైన సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లుతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం ఎస్టీయూ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ప్రత్యేక సలహాదారుడు ఎస్ఏ గౌస్, ఎంపీపీ యువరాజు, ఎంపీడీఓ బాలాజీ, ఎంఈఓ చంద్రశేఖర్ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎన్ నాగరాజు, మండల కన్వీనర్ బాలగురునాథ్, పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ధవనంభక్త, గోపిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

పెద్దపంజాణి : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే వెంకటేగౌడ తెలిపారు. స్థానిక స్త్రీ శక్తి భవనంలో కొత్తగా పింఛన్ మంజూరైన 327 మందికి నగదు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గతంలో 20 ఏళ్లపాటు ఎమ్మెల్యే, మంత్రిగా పనిచేసిన వ్యక్తి నియోజకవర్గానికి చేసింది శూన్యమని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డెప్ప, జెడ్పీటీసీ సభ్యులు సుష్మకీర్తి, వైస్ ఎంపీపీలు జీడీ బాబు, అంజమ్మ, సింగిల్ విండో చైర్మన్ శంకరప్ప, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బాగా రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్, కో-ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, పార్టీ జిల్లా కార్యదర్శులు తమ్మిరెడ్డి, సుహేబ్, మాకయ్య, ఏఎంసీ డైరెక్టర్లు ఎర్రబల్లి శ్రీనివాసులు, సురేష్ పాల్గొన్నారు. అనంతరం సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు ఖలీల్ ఉన్నారు.

కుప్పంరూరల్ : మండలంలోని కొటాలూరు, అడవిబూదుగూరు, మల్లానూరు, మోట్లచేను గ్రామాల్లో పార్టీ మండల కన్వీనర్ మురుగేష్ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ ప్రారంభించారు.

శాంతిపురం : మండలంలోని సొన్నేగానిపల్లె, ఎంకేపురం, మఠం, దండికుప్పంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, ఎంపీపీ వసుంధర, పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు మంజునాథరెడ్డి, గజ్జల మోహన్, మురళి, చక్రపాణిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు లోకనాథరెడ్డి, చంద్రప్ప, పలు కార్పొరేషన్‌ల డైరెక్టర్లు చంగప్ప, పెద్దన్న, కృష్ణమూర్తి, నాయకులు కోదండరెడ్డి, విజయకుమార్, మురుగేష్, కృష్ణ పాల్గొన్నారు.

పలమనేరు : పట్టణంలోని కొత్తపేట సచివాలయంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ క్రమంలోనే టీడీపీ నేత లోకేష్ తండ్రి సుబ్రమణ్యానికి కొత్తగా మంజూరైన పెన్షన్ అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు గోపాల్‌రెడ్డి, షరీఫ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేతులమీదుగా నేడు పెన్షన్ల పంపిణీ

గంగవరం : మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు నూతనంగా పింఛన్ మంజూరైన వారికి ఎమ్మెల్యే వెంకటేగౌడ నగదు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ శివప్రసాద్, పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి తెలిపారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రెడ్డీశ్వర్‌రెడ్డి మంగళవారం పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ రాజేంద్ర తెలిపారు.



పలమనేరు : టీడీపీ నేత తండ్రికి పింఛన్ అందిస్తున్న దృశ్యం



శాంతిపురం : మఠంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న నాయకులు

త్వరలోనే భూహక్కు పత్రాలు



మాట్లాడుతున్న సర్పంచ్ బాబురెడ్డి

రామకుప్పం: విజలాపురం పంచాయతీలోని రైతులకు త్వరలోనే శాశ్వత భూహక్కు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్, సర్పంచ్ విజలాపురం బాబురెడ్డి తెలిపారు. గ్రామ సచివాలయంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాల ఓబనపల్లె, కడిసిన కుప్పం, బట్టువారిపల్లె, విజలాపురం, అంకిరెడ్డిపల్లె నిర్వహించిన రీసర్వేలో కొన్ని తప్పులు దొర్లాయని, వాటిని సవరించి కొత్త పాసుపుస్తకాలను త్వరలోనే అందిస్తామని వెల్లడించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి బాబు పాల్గొన్నారు.

ఉపాధ్యాయనికి పూలే అవార్డు



పెంచలమ్మ

కుప్పంరూరల్ : మండలంలోని ఆవులనత్తం పాఠశాల ఉపాధ్యాయని ఎస్.పెంచలమ్మకు తిరుపతిలోని మహాత్మ జ్యోతిరావు పూలే ఫౌండేషన్ వారు అవార్డుకు ఎంపిక చేశారు. మంగళవారం సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకుని తెలంగాణ గవర్నర్ తమిళిసై చేతుల మీదుగా అవార్డు బహూకరించనున్నారు. ఈ సందర్భంగా పెంచలమ్మను ఎంఈఓ మహబూబ్‌బాషా, ఉపాధ్యాయులు చిట్టిబాబు, రాజ్‌కుమార్, గోపాలకృష్ణ, శరవణ, సుబ్బరామ్, కార్తికేయన్, కేశవులు, వెంకటేశయ్య, జగదీష్, వరలక్ష్మి, సంధ్య, భారతి, సునీత, సునంద అభినందించారు.

వలంటీర్లకు సన్మానం



వలంటీర్లను సత్కరిస్తున్న జాఫర్

పలమనేరు : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా లబ్ధిదారులకు అందిస్తున్న గంటావూరు వలంటీర్లు, సచివాలయ సిబ్బందిని వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జాఫర్ సోమవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వీఆర్ఓ రమేష్, సెక్రటరీ జలంధర్, వెల్ఫేర్ అసిస్టెంట్ శివకుమార్ పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలకు విద్యార్థిని



హేమావతిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పలమనేరు : మండలంలోని మండిపేటకోటూరు ప్రభుత్వ ఉన్నతపాఠశాల పదో తరగతి విద్యార్థిని హేమావతి అంతర్‌జిల్లా వాలీబాల్ పోటీలకు ఎంపికై నట్టు ప్రధానోపాధ్యాయుడు ఈశ్వరప్రసాద్ తెలిపారు. సోమవారం ఈ మేరకు విద్యార్థినిని ఉపాధ్యాయులు అభినందించారు.

ఉపాధి కోసం బ్యూటీషియన్ కోర్సు

కుప్పం : ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రాంగణంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా మహిళలకు ఉపాధి కల్పించేందుకు బ్యూటీషన్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపల్ జగన్నాథరావు తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడుతూ ఆసక్తిగల 35 ఏళ్లలోపు మహిళలు స్కిల్ హబ్ సెంటర్ కో-ఆర్డినేటర్ రాజారెడ్డిని 9052507933 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. ఉచితంగా అందించే శిక్షణకు 90 శాతం హాజరు ఉంటే స్టయిఫండ్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

క్యాలెండర్.. డైరీల ఆవిష్కరణ



ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నేతలు



డైరీ విడుదల చేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

పలమనేరు : పట్టణంలోని ఎమ్మార్సీలో సోమవారం ఎస్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరించారు. ఎంఈఓ లీలారాణి మాట్లాడుతూ డైరీలో ఉపాధ్యాయులకు అవసరమైన సమాచారం ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ నేతలు యాసీన్ షరీఫ్, భాస్కర్, అస్లాం, రజాక్, రెడ్డిమోహన్ పాల్గొన్నారు.

బాస్ ఆధ్వర్యంలో..

పట్టణంలోని ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో బాస్ నేతలు కైవారం తాత క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సద్గురు యోగి నారాయణ బలిజ సంఘ సభ్యులతోపాటు బాస్ నాయకులు సుధాకర్, బాబు,కిరణ్, నరసింహులు, నరేష్ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులు..

పుంగనూరు : విశ్రాంత ఉద్యోగుల సంఘం డైరీని సంఘం కార్యదర్శి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కరువు భృతి విడుదల చేయాలని కోరారు. సమావేశంలో విశ్రాంత ఉద్యోగులు సుబ్రమణ్యం, భరత్‌భూషణ్, లీలావతమ్మ, దొరస్వామి, చెంగారెడ్డి, ధనలక్ష్మి అమ్మాల్ , సిద్ధలింగం, రమేష్ పాల్గొన్నారు.

సచివాలయం కోసం వినతి

రామకుప్పం: మండలంలోని పెద్దతండాలో గ్రామ సచివాలయం ఏర్పాటు చేయాలని కలెక్టర్ హరినారాయణ్‌కు సర్పంచ్ మోహన్‌నాయక్ సోమవారం వినతిపత్రం అందించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు మోహన్‌నాయక్ తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు భాస్కర్‌నాయక్, చిన్నరాజునాయక్ పాల్గొన్నారు.

'ముక్కోటి' వైభవం.. మురిసిన భక్తజనం



పలమనేరు : నిర్వాణ నారాయణుని ఆలయంలో ప్రత్యేక పూజలు



పుంగనూరు : ఉభయదేవేరులతో వేంకటేశ్వరస్వామి



చౌడేపల్లె : విశేషాలంకారంలో ఆంజనేయస్వామి

- ఆలయాలకు వైకుంఠ ఏకాదశి శోభ
- ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు

పలమనేరు : పట్టణంలోని ఆలయాల్లో సోమవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మన్నారునాయునిపల్లెలోని నిర్వాణ నారాయణ స్వామి, పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో విశేష అభిషేకాలు జరిపించారు.

పుంగనూరు : ముక్కోటి ఏకాదశి సందర్భంగా పట్టణంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణ వెంకటేశ్వరస్వామి , సత్యనారాయణ స్వామి, గూడూరుపల్లె వద్ద లక్ష్మీనరసింహాస్వామి , దత్తాత్రేయస్వామి ఆలయాల్లో అభిషేకాలు , హోమాలు జరిపించారు. కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించారు.

గంగవరం: కీలపట్ల కోనేటిరాయస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివారిని విశేషంగా అలంకరించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 5 గంటలు నుంచి భక్తులను ఉత్తర ద్వారం గుండా శ్రీవారి దర్శనానికి అనుమతించారు. ఆలయ అధికారులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కీర్తనలు ఆలపించారు. ఎస్ఐ సుధాకర్‌రెడ్డి, ఏఎస్ఐ అశ్వర్థనారాయణ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించారు. కాగా నేడు ద్వాదశి సందర్భంగా స్వామివారికి తిరుచ్చి సేవ నిర్వహించనున్నట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ గజేంద్ర తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, సూపరింటెండెంట్ మునిచెంగ్రాయులు, అర్చకులు దేవరాజాచార్యులు, హర్షాదీక్షితులు పాల్గొన్నారు.

గుడుపల్లె: మండలంలోని కనమనపల్లెలోని శ్రీ దేవి భూదేవి సమేత శ్రీనివాసస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉత్తర ద్వారం గుండా భక్తులను శ్రీవారి దర్శనానికి అనుమంతించారు. స్వామి వారు వజ్రాలంకరణతో అనుగ్రహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా పట్టు వస్త్రాలతో అలంకరించారు. స్వామి వారు గరుడ వాహనంపై ఊరేగుతూ దర్శనమిచ్చారు.

రొంపిచెర్ల: కొత్తపల్లె శ్రీవారి పాదక్షేత్రంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వారా దర్శనంతో భక్తులు స్వామి వారిని సేవించుకున్నారు. టీటీడీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. బూరగమంద శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారం గుండా భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకున్నారు.

కుప్పంరూరల్ : మండలంలోని బేగరాయస్వామి కొండ, చీలేపల్లె, యానాదిపల్లె, గుడ్లనాయనపల్లె , రాజనం గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తరద్వారం ఏర్పాటు చేసి భక్తులకు దర్శనం కల్పించారు.

చౌడేపల్లె: స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.స్వామివారికి అర్చకుడు వశిష్టాచార్యులు అభిషేకం నిర్వహించారు. బజారువీధిలోని శ్రీ అభీష్టద మృత్యుంజయేశ్వరస్వామి, రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు.

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని దేవళంపేటలో వెలసిన లక్ష్మీ నరసింహస్వామి వారికి ఘనంగా రథోత్సవం నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకీ సేవ జరిపించారు. అర్చకుడు అనంతాచార్యులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ మురళీధర్, నేతలు నాథమునిరెడ్డి, మునిబాలసుబ్రమణ్యం, దేవేంద్రరెడ్డి, నరసింహులు, దామోదర్, రమణ, శివ, కోదండ, గురుస్వామి పాల్గొన్నారు.

రామకుప్పం: స్థానిక వేంకటేశ్వరస్వామి ,కోదండరామస్వామి ఆలయాలు, కొంగనపల్లెని వేణుగోపాలస్వామి, ఆవులకుప్పం కోదండరామస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బైరెడ్డిపల్లె : కడపనత్తం సమీపంలోని నల్లగుండ్రాయస్వామి ఆలయంలో ఏకాదశి పూజలను వైభవంగా నిర్వహించారు. అర్చకుడు రామకృష్ణమాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.



గుడుపల్లె: స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు



పులిచెర్ల(కల్లూరు): పల్లకిపై ఊరేగుతున్న లక్ష్మీనరసింహ స్వామి



రామకుప్పం: వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న భక్తులు



రొంపిచెర్ల: ప్రత్యేక అలంకరణలో స్వామి వారు